# ప్రచారంలో దూసుకెళ్తున్నా ఆముదాపల్లి సర్పంచ్ అభ్యర్థి

**అగ్నిధారన్యూస్ శంకరపట్నం** శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కన్నబోయిన జంపయ్య యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి , మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జంపయ్య ను గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆముదాలపల్లి ప్రజలను ఆయన కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు సౌకర్యాలను కల్పిస్తున్నమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆయన మాట్లాడుతూ ప్రజలను విజ్ఞప్తి చేశారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జంపయ్యను గెలిపిస్తే ఆముదాలపల్లి గ్రామంలో మరింత మెరుగైన అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు సంక్షేమ పథకాలు కల్పిస్తామని ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలను విజ్ఞప్తి చేశారు, ఆముదాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జంపయ్యను గెలిపిస్తే గ్రామంలో మరింత మెరుగైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,



చేపడుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఏ ఎంసీ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**తోటపల్లి గ్రామ భరోసా సర్పంచ్ అభ్యర్థి రమణమ్మ.**



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** మండలంలోని తోటపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భరోసా సర్పంచ్ అభ్యర్థి రమణమ్మ అన్నారు. ఆదివారం ఆమె గ్రామంలో వివిధ వార్డుల్లో తిరుగుతూ ఓటర్లను కలిసి మాట్లాడారు. గ్రామ సర్పంచ్ గా గెలిస్తే ఆమె చేసే అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్తులకు వివరించారు. గ్రామంలోని మురుగు కాలువల నిర్మాణం, సిసి రహదారుల నిర్మాణం, వీధిలైట్ల ఏర్పాటు, గ్రామంలోని వైద్యశాల, పశు వైద్యశాల నిర్వహణలో సక్రమంగా చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని అర్హత గల పెన్షన్ దారులకు పెన్షన్ వచ్చే విధంగా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తానని వివరించారు. గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రవీందర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ, భీమయ్య, పరుశరాములు, పర్వతాలు, శేఖర్, రామకృష్ణ, రాము, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి తలకొండపల్లిని అభివృద్ధి చేస్తా

**తలకొండపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థి జుట్టు తిరుపతి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ తలకొండపల్లి సర్పంచ్ అభ్యర్థి జుట్టు తిరుపతి ఇంటింటి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. తలకొండపల్లి మండల కేంద్రానికి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనకు ఒక్క అవకాశం ఇవ్వండి కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించాలని గడపగడపకు తిరిగి ఓటు అడుగుతున్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ సహాయ సహకారాలను అందిస్తున్నారు. పదవిలో లేకపోయినా, ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగత నిబద్ధతతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ గ్రామస్తులు కలిసి పనిచేయడం, విద్యా, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, ఉపాధి వంటి రంగాలపై దృష్టి సారించడం ద్వారా అభివృద్ధి చెందుతుందని లక్ష్యంతో పని చేస్తున్నారు. తలకొండపల్లి అభివృద్ధిగా తన వంతు కృషి చేస్తానని జుట్టు తిరుపతి అన్నారు. బడుగు బలహీన వర్గాల బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని తలకొండపల్లి ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు.

## నారి శక్తి అవార్డు 2025కు తేజస్వి బండారి ఎంపిక



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ఎమ్మెస్ అగర్వాల్ గ్రూప్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ తేజస్వి బండారి ప్రముఖ నారి శక్తి అవార్డు 2025 గోవా ఎడిషన్లో ప్రొఫెషనల్ ఉమన్ అచీవర్ అవార్డ్ కు ఎంపికయ్యారు. కార్పొరేట్ రంగంలో ఆమె ప్రతిభ, నిబద్ధత, నాయకత్వం ఈ గౌరవానికి కారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 14న గోవాలో నిర్వహించే కార్యక్రమంలో తేజస్వి అవార్డు ను అందుకోనున్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

**సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ముటుపూరి వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ముటుపూరి కమలమ్మ నారాయణ దంపతుల జ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమంలో భగవద్గీత పారాయణ సమితి హరిచంద్ర ఆధ్వర్యంలో భక్త బృందం 18 పర్యాయాలు గీతా పారాయణం , హనుమాన్ చాలీసా పఠించారు అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మట్ట వెంకటయ్య గౌడ్,



కృష్ణారెడ్డి, శశి పాల్ రెడ్డి, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులకు గీతా పారాయణ భక్త బృందానికి శాలువాలు కప్పి, భగవద్గీత బుక్కులను అందజేశారు పూరి వజ్ర లింగం, ఉప్పు ఆంజనేయులు, రామాచారి, బాలయ్య, మట్ట కృష్ణయ్య,

## గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వెల్దండ సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. తనను సర్పంచ్ గెలిపిస్తే గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండ దండలతో పోటీ చేస్తున్నట్లు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు



సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితో వెల్దండ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తెలిపారు. వెల్దండ గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు,

## గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి నాగార్జున గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వంగ నాగార్జున గౌడ్ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. వంగ నాగార్జున గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సుద్దకల్ గ్రామంలో సర్పంచ్ పోటీ చేస్తున్నానని సుద్దకల్ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. తనను సర్పంచ్ గెలిపిస్తే గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండ దండలతో పోటీ చేస్తున్నట్లు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితో వల్ల సుద్దకల్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని వంగ నాగార్జున గౌడ్ తెలిపారు. సుద్దకల్ గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు,

## గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా





**ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ అభ్యర్థి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పడకల్ గ్రామంలో సర్పంచ్ పోటీ చేస్తున్నానని గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. తనను సర్పంచ్ గెలిపిస్తే గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అండ దండలతో పోటీ చేస్తున్నట్లు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అనేక విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితో వల్ల పడకల్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశానని డో కూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు. పడకల్ గ్రామ ప్రజలు భారీ మెజార్టీతో కత్తెర గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు,

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**సుద్దకల్ సర్పంచ్ అభ్యర్థి కడారి ఆంజనేయులు యాదవ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం సుద్దకల్ గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సర్పంచ్ అభ్యర్థులు తమ తమ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. సుద్దకల్ సర్పంచ్ అభ్యర్థి కడారి ఆంజనేయులు యాదవ్ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తమకు అవకాశం కల్పిస్తే గ్రామాభివృద్ధికి తోడ్పాటు చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి సమస్య నా సమస్యగా పరిష్కరించే దిశగా గ్రామంలోని దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు చేస్తానని అంజనేయులు యాదవ్ అన్నారు.

## ఓసిపి 3 లో ఈపి ఫిట్టర్ కి ప్రమాదం



**అగ్నిధార గోదావరిఖని టౌన్ డిసెంబర్: 07** పెద్దపల్లి జిల్లా 8 ఇంక్లైన్ కాలనీ లో ఓసిపి 3 రిలే/ (హరిత శవాల్ ) లాక్ తితు పిన్ను కొడుతున్న సమయంలో చిప్పు ఎగిరి వచ్చి ఈపి ఫిట్టర్ నరేందర్ చేతికి తగిలి గాయం అవ్వడం తో వెంటనే తోటి కార్మికులు హుటా హుటిన సింగరేణి ఏరియా హాస్పిటల్ తరలించారు ఓసిపి 3 లో ఈపి ఫిట్టర్ నరేందర్ కి ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే ఎఐటియుసి అసిస్టెటెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యామ్ సన్ నరేందర్ నీ పరామర్శించారు అనంతరం డాక్టర్ తో మాట్లాడి కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు

## గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకరణ

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం),:** గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఆదివారం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. అధ్యక్ష పదవికి దేవరకొండ మాధవరావు, శాఖ కోశాధికారిగా రాజ్ కుమార్ ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఆత్మీయంగా అభినందిస్తూ, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. నూతన నాయకత్వం పట్ల జర్నలిస్టులు విశ్వాసం వ్యక్తం చేస్తూ, మీడియా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు.సీనియర్ పాత్రికేయులు వంకీ, రామూలారి, రవీందర్ రెడ్డి, అల్లెంకి లచ్చన్న, కూకల లక్ష్మణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు.



